మెట్‌పల్లి: పట్టణంలో అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, తదితరులు

కొడిమ్యాల: మండల కేంద్రంలో కార్మిక జెండా ఆవిష్కరిస్తున్న తాపీమేస్త్రీ సంఘం అధ్యక్షుడు రవి

ఘనంగా మే డే

- జిల్లా వ్యాప్తంగా కార్మిక జెండాలు ఎగురవేసిన ఆయా సంఘాల నాయకులు, కార్మికులు

పెగడపల్లి: మండల కేంద్రంలో ర్యాలీ తీస్తున్న ఏఐటీయూసీ నాయకులు

జగిత్యాల/మెట్‌పల్లి/కోరుట్ల/ కోరుట్ల రూరల్/ జగిత్యాల రూరల్/సారంగాపూర్/మేడిపల్లి/ పెగడపల్లి/వెల్గటూర్/కొడిమ్యాల/కథలాపూర్, మే 1: జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రజలు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఆయా సంఘాల, పార్టీల నాయకులు, కార్మికులు కార్మిక జెండా ఎగురవేసి, వందనం చేశారు. కాగా, మెట్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, పాత బస్టాండ్‌లో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏశవేణి గణేశ్ కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. జగిత్యాల పట్టణంలోని 25వ వార్డు (ఆనంద్‌నగర్)లో మున్సిపల్ కార్మికులను కాలనీకి చెందిన అరుముల్ల పవన్ శాలువాలతో సత్కరించారు. జగిత్యాలలోని బీట్ బజార్‌లో గల ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మిక జెండాను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ముక్రం, జగిత్యాల టౌన్ ఇన్‌చార్జి వెన్న మహేశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎన్నం రాజ గంగు, బీసీ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, అనసూర్య, రాధ, సత్తక్క, పొన్నం రాజమల్లయ్య, కిరణ్, అల్తాఫ్, వెంకట్, రజాక్, చందు, సాజిత్, మొయిజ్, నారాయణ, అప్సర్, మల్లేశం పాల్గొన్నారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్పందన, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి శాలువాలతో సన్మానించారు. ఎల్‌ఐసీ కార్యాలయం ఎదుట ఏవోఐ రాజ్ కుమార్ కార్మిక జెండా ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంతం, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లో పంచాయతీ కార్మికులు కార్మిక సంఘం జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పులి మల్లేశం, నాయకులు శ్రీకాంత్, కొండయ్య, లక్ష్మీరాజం, గంగలచ్చన్న, నిర్మల, లక్ష్మి, బక్కవ్వ, పోచవ్వ, లచ్చయ్య, తిరుపతి, ఇందయ్య, రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు. మేడిపల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో సీపీఐ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు భూమయ్య, దుబ్బ రాజం, హన్మంతు, రవీందర్, గంగరాజం పాల్గొన్నారు. పెగడపల్లిలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు భూమేశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు ర్యాలీ తీశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, సురేశ్, శంకర్, శేఖర్, స్వామి, భూమయ్య, అంజయ్య, గఫూర్ పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండలాల్లో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ నాయకులు మల్లేశం, రాజయ్య, శ్రీనివాస్, మల్లయ్య, కొమురయ్య పాల్గొన్నారు. కొడిమ్యాలలోని అంగడి బజార్‌లో తాపీమేస్త్రీ సంఘం అధ్యక్షుడు రవి, బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ జిల్లా కో-ఆర్డినేటర్ కోమటి చంద్రశేఖర్ కార్మిక జెండా ఆవిష్కరించారు. మల్యాలలోని బ్లాక్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంతమ్మ కార్మిక జెండా ఎగుర వేశారు. కోరుట్ల పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో ఏఐటీయూసీ, తెలంగాణ బీడీ కామ్‌గార్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ, ఐఎఫ్‌టీయూ నాయకులు రాములు, భూమేశ్వర్, గంగాధర్, కలీం, రహీం, బాలయ్య పాల్గొన్నారు

సీఎంఆర్ బకాయిలు అప్పగించాలి

- కలెక్టర్ సత్యప్రసాద్
- రా రైస్ మిల్లర్లతో సమీక్ష

జగిత్యాలరూరల్: విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, పక్కన డీఈవో రాము

జగిత్యాల, మే 1: 2024-25 వానకాలానికి సంబంధించిన సీఎంఆర్ బకాయిలు చెల్లించాలని కలెక్టర్ సత్యప్రసాద్ మిల్లర్లకు సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయంలో రా రైస్ మిల్లర్లతో గురువారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎంఆర్ బకాయిలు చెల్లించని రైస్ మిల్లర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారీ లక్ష్యం ప్రకారం వారి పరిధిలోని మిల్లుల నుంచి సీఎంఆర్ డెలివరీ చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు. సీఎంఆర్ నిల్వ చేసేందుకు గోడౌన్లలో స్థలం కేటాయించాలని ఎఫ్‌సీఐ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలోఅదనపు కలెక్టర్ బీఎస్ లత, జిల్లా పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు అభినందన

జగిత్యాల రూరల్, మే 1: కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో 24 మంది విద్యార్థులు 550కి పైగా మార్కులు సాధించగా, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. అలాగే, విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపాల్ సరితాదేవి, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేష్, ఉపాధ్యాయులు ప్రవీణ్, సతీశ్, కిష్టయ్య, వెంకటేశ్, సైదుల్లా శాన్, ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

జగిత్యాలరూరల్: ధాన్యం కొనుగోళ్ల వివరాలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ బీఎస్ లత

సారంగాపూర్, మే 1: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు. మండలంలోని రేచపల్లి, లచ్చనాయక్ తండా, సారంగాపూర్, నాయకపుగూడెం, బీర్‌పూర్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆమె సందర్శించారు. ఆయా సెంటర్లలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దని, తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలని, డాటా ఎంట్రీ పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఐకేపీ, డీసీఎంఎస్ అధికారులు, సెంటర్ల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోళ్ల వివరాలు ఆన్‌లైన్ చేయాలి

జగిత్యాల రూరల్, మే 1: ధాన్యం కొనుగోళ్ల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అధికారులను ఆదేశించారు. జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట, రూరల్ మండలంలోని హైదర్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. కేంద్రాల్లో కొనుగోళ్ల వివరాలు, రవాణా, తూకం, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. తూకం వేసిన ధాన్యం వెంటవెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, నాయబ్ తహసీల్దార్లు తిరుపతి, కార్తీక్ రెడ్డి, డీటీ వరప్రసాద్, ఏపీఎం గంగాధర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం

రాములపల్లి వద్ద బస్సును ప్రారంభిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, ఆర్టీసీ డీఎం కల్పన

పెగడపల్లి, మే 1: ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండలం రాములపల్లి వద్ద పెగడపల్లి-దేవికొండకు నడుపుతున్న ఆర్టీసీ బస్సును గురువారం ఆయన జగిత్యాల డీఎం కల్పనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, కరోనా సమయంలో నిలిపి వేసిన ఈ బస్సు సర్వీసును ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసం తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం విప్ లక్ష్మణ్‌కుమార్ గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి బస్సులో టికెట్ కొని దేవికొండ వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, నందగిరి విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్లు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు

న్యాయ విజ్ఞాన సదస్సు

మెట్‌పల్లి రూరల్, మే 1: ప్రజల కోసం రూపొందించిన ఏ చట్టాల నుంచైనా నిబంధనలు పాటించినప్పుడే ప్రయోజనం పొందగలమని మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. మేడేను పురస్కరించుకొని గురువారం మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, కార్మిక చట్టాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు రాజ్‌మహ్మద్, మగ్గిడి వెంకటనర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, దయ్య రాజారాం, గడ్డం శంకర్‌రెడ్డి కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తొగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్, కార్యవర్గ సభ్యులు నర్సాగౌడ్, శేఖర్, సత్యనారాయణ, గంగాధర్, గోపి, వెంకటేశ్, కార్మిక కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ గణేశ్, ఏఎస్ఐ సత్యనారాయణ, కార్మిక నాయకుడు ఉస్మాన్ పాల్గొన్నారు.

7లోగా ఆస్తి పన్ను చెల్లిస్తే రాయితీ

మెట్‌పల్లి టౌన్, మే1: పట్టణంలో ఈనెల 7వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించే వారికి 5 శాతం రాయితీ ఇస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో 2025-26 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ప్రభుత్వం కల్పించే రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల రూరల్, మే 1: తెలంగాణ ప్రభుత్వం, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ప్రభుత్వ మహిళా టెక్నికల్ శిక్షణ సంస్థ (హైదరాబాద్)లో పాలిటెక్నికల్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనాథ బాలికలు, తల్లి, తండ్రిని కోల్పోయిన బాలికలు, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికలు, దివ్యాంగ బాలికలు అర్హులని తెలిపారు. సివిల్ ఇంజినీర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, తదితర కోర్సుల్లో ప్రతి కోర్సులో 60 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. మొత్తం 240 సీట్లలో 70శాతం తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ బాలికలకు, తల్లి లేదా తండ్రిని కోల్పోయిన నిరుపేద బాలికలకు కేటాయించడం జరుగుతుందన్నారు. పాలిటెక్నిక్ అర్హత ప్రవేశ పరీక్ష రాయకున్న కనీసం పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, 3శాతం సీట్లు దివ్యాంగులకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఎంపికైన బాలికలకు ఉచిత విద్యతో పాటు వసతి కల్పించనున్నట్లు తెలిపారు. స్టడీ సర్టిఫికెట్లతో మే 20లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు బాల రక్షభవన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపునకు సర్వే

మల్లాపూర్, మే 1: గుండంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు గురువారం ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి వెళ్లి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలత, కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకుడు అంతడ్పుల నర్సయ్య పాల్గొన్నారు.

టెంట్ హౌస్ సామగ్రి దగ్ధం

ధర్మపురి, మే 1: ధర్మపురిలోని ఎస్‌హెచ్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ గోదాంలో ఉన్న టెంట్ హౌస్ సామగ్రికి నిప్పంటుకొని మొత్తం దగ్ధమైంది. సుమారు రూ. 10 లక్షల వరకు నష్టం జరిగినట్లు గార్డెన్స్ యజమాని షబ్బీర్ తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గురిపై చీటింగ్ కేసు

జమ్మికుంట, మే1: విదేశాలకు టికెట్ బుక్ చేస్తామని చెప్పి రూ.6లక్షలు తీసుకుని మోసం చేసిన హెడ్ కానిస్టేబుల్ సహా మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వీ రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన వోల్లాల రవీంద్రనాథ్‌గౌడ్ కూతురు ఉన్నత విద్య కోసం యూఎస్ఏకు వెళ్లేందుకు సిద్ధమైంది. రవీంద్రనాథ్ కరీంనగర్‌లోని అమృత ట్రావెల్స్ యజమానికి దయ్యాల సతీశ్‌ను సంప్రదించాడు. తన బాబాయ్ దయ్యాల శ్రీనివాస్ జమ్మికుంటలో హెడ్ కానిస్టేబుల్‌గా చేస్తున్నాడని చెప్పాడు. హెచ్‌సీపై నమ్మకంతో సతీశ్‌కు రవీంద్రనాథ్ గౌడ్ ఫోన్ పే ద్వారా రూ.లక్షా 80వేలు చెల్లించాడు. 13.08.2023న టికెట్ బుక్ అయిందని సతీశ్ నమ్మబలికాడు. దీంతో బాధితుడు తన కూతురు ఫీజు బ్యాంకు ద్వారా రూ.40లక్షల రుణం తీసుకుని కాలేజీకి చెల్లించాడు. 13న వెళ్లాల్సిన బాధితుడి కూతురు టికెట్ టెక్నికల్ సమస్య వల్ల రద్దైందని సతీశ్ చెప్పాడు. టికెట్ కోసం రూ.3లక్షల 25 వేలు ఇవ్వాలని కోరగా, రూ.2లక్షలను రవీంద్రనాథ్, సతీశ్‌కు ఇచ్చాడు. మొత్తం డబ్బులు రీఫండ్ వస్తుందని నమ్మబలికి మరో రూ.3లక్షల 27వేలను ఫోన్ పే ద్వారా తీసుకున్నాడు. ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా ఆంధ్రప్రదేశ్‌లోని కడపకు చెందిన నవీన్ వ్యవహరించాడు. దాదాపు రెండేళ్లుగా తిప్పుకొంటూ తీసుకున్న డబ్బులు ఇవ్వలేదని, ముగ్గురు కలిసి రూ.6లక్షలు మోసం చేశారని బాధితుడు రవీంద్రనాథ్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్(కరీంనగర్), నవీన్, సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

14 నుంచి డిగ్రీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, మే 1: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో అన్ని డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ రెండో, నాలుగో, ఆరో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభమవుతాయని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష సమయవేళలు త్వరలో ప్రకటిస్తామని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్ఈ, తదితరులు

జగిత్యాల, మే 1: జగిత్యాలలోని జిల్లా కార్యాలయంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎస్ఈ సాలియా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలను టోల్ ఫ్రీ నంబర్ 1912లో సంప్రదించాలని తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేఫ్టీ అధికారి గంగారాం, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుమడుగు సహకార సంఘం కార్యదర్శి పై వేటు

రాయికల్, మే 1: ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రాయికల్ మండలం ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తిరుపతిని సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం పాలక వర్గానికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో పాటు ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి హమాలీలను ఏర్పాటు చేయకపోవడంతో వీరాపూర్ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో వీరాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం, డీటీ గణేశ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయికుమార్‌లు గురువారం సందర్శించి ధాన్యం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏపీడీ

కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు పీడీ చరణ్‌దాస్

పెగడపల్లి, మే 1: మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఏ అడిషనల్ పీడీ చరణ్‌దాస్ గురువారం పరిశీలించారు. కేంద్రంలో ధాన్యం విక్రయానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే తూకం వేసి, మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ డీపీఎం మల్లేశం, ఏపీఎం సమత, సీసీ తిరుపతి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయం

సారంగాపూర్, మే 1: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలం తుంగూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బూస హర్ష పదో తరగతిలో 575 మార్కులు సాధించి, మేధా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యాభ్యాసానికి ఎంపికయ్యాడు. కాగా, డీఈవో కార్యాలయంలో గురువారం హర్షతో పాటు తల్లిదండ్రులను జిల్లా విద్యాధికారి రాము శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, ఆనంద్, గోవర్ధన్, వెంకటేశ్, విగ్నేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలు నిబంధనలు పాటించాలి

విద్యానగర్, మే 1: ప్రైవేట్ హాస్పిటల్స్ నిబంధనలు తప్పక పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వహణ అనుమతులకు సంబంధించిన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జరిగింది. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, ప్రైవేట్ హాస్పిటల్స్ ఆస్తి పన్ను, నీటి పన్ను నిర్దిష్ట సమయంలో చెల్లించాలని, ఇతర నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ప్రభుత్వం నిర్వహించే ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, ప్రతి ప్రైవేట్ హాస్పిటల్ పార్కింగ్ సౌకర్యం విధిగా ఉండాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు ఎనమళ్ల నరేశ్, హెచ్ఈవో బాలయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల టౌన్, మే 1: వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పురాని పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువాం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, 15 సంవత్సరాల్లోపు విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు వేదిక్ గణితం, సంగీతం, ఆటలు, యోగా వంటి అంశాల్లో మెలకువలను నేర్పుతామన్నారు. విద్యార్థులకు స్టేషనరీ మెటీరియల్స్, స్నాక్స్, తాగునీరు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెగడపల్లి, మే 1: పెగడపల్లిలోని ఎమ్మార్సీలో యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును గురువారం అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సులోచన మాట్లాడుతూ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు యోగా, కరాటే, డ్రాయింగ్, ఇండోర్, అవుట్ డోర్ క్రీడలు వంటి వాటిలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, సీఆర్పీలు రాజమల్లు, మల్లేశం, ప్రసాద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, మే 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సమ్మర్ క్యాంపును అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కిశోర్, నాయకులు కొంద్ర రాంచందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నారవేని గంగధర్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సీఆర్పీ రవి, కిరణ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వెల్గటూర్, మే 1: ఎండపల్లి మండల కేంద్రంతో పాటు గుల్లకోట లో వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను గురువారం వెల్గటూర్ ఏఎంసీ చైర్‌పర్సన్ గుండాటి గోపిక-జితేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంచంద్రం, కోచ్ కొమురయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐలాపూర్‌లో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

బాధిత కుటుంబాలకు పరామర్శ

కోరుట్ల రూరల్, మే 1: మండలంలోని ఐలాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త చెప్యాల నరేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరామర్శించారు. కార్యకర్త కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే, కల్లూరు గ్రామానికి చెందిన రాజారపు ప్రకాశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, మెట్‌పల్లి మాజీ ఎంపీపీ సాయిరెడ్డి, నాయకులు పిడుగు సందయ్య, గంగాధర్, వనతడుపుల అంజయ్య, బాపురావు, జగన్‌రావు, లింగంపల్లి అంజయ్య, సుతారి ఆనంద్, రాధారపు నర్సయ్య తదితరులున్నారు.

ఎంఈవోల సమీక్ష

కమన్‌చౌరస్తా, మే 1 : ప్రభుత్వ పాఠశాల్లో పదో తరగతి చదివిన 6,200 మంది విద్యార్థుల్లో ఫెయిల్ అయిన 205 మందిపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే నెలలో జరుగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. పదో తరగతి ఫలితాలు, విద్యాశాఖలో భవిష్యత్తు కార్యాచరణ పై కరీంనగర్‌లోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.

టీబీ కిట్ ఆవిష్కరణ

కొడిమ్యాల, మే 1: మండల కేంద్రంలో గురువారం టీబీ కిట్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, మండల వైద్యాధికారి పరమేశ్వరి, సీహెచ్‌వో రాజశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్

బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, మే 1: మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. విన్నర్ జట్టుకు రూ. 15000, రన్నర్ జట్టుకు రూ. 10000 నగదు బహుమతి ఇవ్వనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, బండ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చిలువేరి నారాయణ గౌడ్, మ్యాకల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

చిన్నమెట్‌పల్లిలో ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోరుట్ల రూరల్, మే 1: మండలంలో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత రావడంతో ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు గురువారం విజయోత్సవ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం

కొడిమ్యాల, మే 1: జాతీయ మానవ హక్కుల సంఘం మండల కమిటీని గురువారం జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. మండలాధ్యక్షుడిగా చెన్న దేవేందర్, ఉపాధ్యక్షుడిగా కట్టెకోల రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉప్పు ఐలయ్య, సంయుక్త కార్యదర్శిగా వీరబత్తిని భాస్కర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నేరేళ్ల శ్రీనివాస్, కోల రాజేశం, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

మారుతీనగర్, మే 1: మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కోయల్కర్ వినయ్ పదో తరగతిలో 547 మార్కులు సాధించగా, ఆంగ్లంలో 94 మార్కులు పొందారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు నంబి రాజేందర్‌శర్మ గురువారం వినయ్‌ని శాలువాతో సత్కరించి, అభినందించారు.